క్లుప్తంగా

పరీక్షా కేంద్రాల తనిఖీ



మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రావు

హుజూరాబాద్‌: ఈనెల 20 నుంచి 26 వరకు జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్ జనార్దన్‌రావు తనిఖీ చేశారు. పట్టణంలోని ఉన్నత పాఠశాలలో(బాలికల) సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి



కూడలిని పరిశీలిస్తున్న కమిషనర్ అయాజ్

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లిలో ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి గ్రామాలకు వెళ్లే కూడలి వద్ద జంక్షన్ ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ తెలిపారు. అధికారులతో కలిసి బుధవారం రాత్రి కూడలిని పరిశీలించారు. నిధుల మంజురుకు ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్థలం సేకరిస్తామని, రోడ్డు ప్రమాదాలు నివారణకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. తొందరలో జంక్షన్ ఏర్పాటు చేసి పట్టణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో టీపీవో శ్రీధర్, ఏఈ నరేశ్ పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

శంకరపట్నం: మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవనం కోసం స్థలం కేటాయించాలని తహసీల్దార్ భాస్కర్‌కు బుధవారం శంకరపట్నం మండల జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు వినతిపత్రం అందించారు. ప్రెస్‌క్లబ్‌కు భవనం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని, పత్రికా రంగంలో విశేష కృషిచేసిన సురవరం ప్రతాప్‌రెడ్డి విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సలహాదారుడు వెంకటస్వామి, గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్షుడు కోరెం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వెంకటేశ్, ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి సాగర్, పల్లె స్వరూప, జర్నలిస్ట్‌లపై దాడుల వ్యతిరేఖ కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేశ్, సంయుక్త కార్యదర్శి కిరణ్, అధికార ప్రతినిధులు ప్రణదీప్, రంజిత్, సభ్యులు అనిత్, సురేశ్, నరేశ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాక్ సూట్స్



ట్రాక్ సూట్స్ అందిస్తున్న ఎంఈవో వేణుకుమార్

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామ పరిధి గుడ్డివెలుగుపల్లిలో వర్క్‌సైట్ పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ ట్రాక్ సూట్స్ అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు, రాజమౌళి, రాగిణి పాల్గొన్నారు. వైద్యాధికారి అశ్విని పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు.

ఫ్యాన్లు బహూకరణ



ఫ్యాన్లు అందిస్తున్న గ్రామపెద్దలు


మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ముద్దసాని శ్రీరాంరెడ్డి రెండు ఫ్యాన్లు బహూకరించారు. వేసవిలో పిల్లలు ఉక్కపోతతో ఇబ్బందిపడకుండా ఉండేందుకు ఫ్యాన్లను అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో జీపీ సెక్రెటరీ అనిత, తిరుపతిరెడ్డి, రమణారెడ్డి, సాయికిరణ్, టీచర్లు మమత, మంజుల పాల్గొన్నారు.

ఎఫ్‌ఏలుగా నియమించాలి

శంకరపట్నం: సీనియర్ మేట్లను ఫీల్డ్‌అసిస్టెంట్లుగా నియమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. మండలంలోని కన్నాపూర్ గ్రామంలో బుధవారం ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లేని చోట సీనియర్ మేట్లను ఎఫ్‌ఏలుగా నియమించాలన్నారు.

ఇటు పోరాదు.. అటు కనిపించదు

- నేషనల్ హైవేతో కొత్తగట్టు జీపీ భవనానికి వెళ్లలేని పరిస్థితి
- జీపీ వద్ద ఎత్తుగా రోడ్డు నిర్మాణం
- కొత్త భవనం నిర్మించాలని కోరుతున్న గ్రామస్తులు



కొత్తగట్టు గ్రామం



కొత్తగట్టు గ్రామపంచాయతీ వద్ద ఎత్తుగా రోడ్డు నిర్మాణం

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామ పంచాయతీ భవనం నిరుపయోగంగా మారింది. ముప్పై ఏళ్ల క్రితం కరీంనగర్– వరంగల్ రహదారి పక్కన జీపీ భవనం నిర్మించారు. గ్రామ పంచాయతీ భవనంతో పాటు మహాత్మాగాంధీ విగ్రహం ఏర్పాటు చేశారు. మండలంలోని ఏ గ్రామంలో జాతిపిత విగ్రహం లేకపోవడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయపార్టీల నాయకులు, ప్రజాసంఘాలవారు జీపీ ఆవరణలో నిర్వహించే మహాత్ముడి జయంతి, వర్ధంతి వేడుకలకు హాజరయ్యేవారు. విద్యుత్ బిల్లులు వసూలు చేసే సిబ్బంది, ఇతర కార్యక్రమాలకు వచ్చే వారితో సందడిగా ఉన్న జీపీ నేడు దారిలేక మూతపడింది. జాతీయ రహదారి నిర్మాణంతో గ్రామపంచాయతీకి దారి లేకుండా కళావిహీనంగా మారింది. కొత్తగట్టు గ్రామం రోడ్డుకు ఒకవైపు జీపీ భవనం మరోవైపు ఉండడంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. గతంలో రోడ్డు దాటి వెళ్లేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. జీపీ భవనం దగ్గరి వరకు రోడ్డు విస్తరించడంతోపాటు అదే ప్రాంతంలో రోడ్డు ఎత్తుగా నిర్మిస్తున్నారు. దారి లేకపోవడమే కాదు జీపీ భవనం కనిపించకుండా తయారైంది. గ్రామసభలు, వివిధ పనుల నిమిత్తం జీపీకి వచ్చే గ్రామస్తులకు పెద్ద చిక్కువచ్చి పడింది. కిలోమీటర్ దూరంలో యూటర్న్ తీసుకొని జీపీ భవనం వద్దకు వెళ్లేందుకు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో 10 వార్డులు, 841 ఇండ్లు ఉన్నాయి. హైవే నిర్మాణంలో భాగంగా గాంధీ విగ్రహం తొలగించడంతోపాటు స్థలం కోల్పోయినందుకు ప్రభుత్వం అందించిన రూ.పది లక్షలకుపైగా నష్ట పరిహారం జీపీ ఖాతాలో వేశారు. అనువైన ప్రదేశంలో నూతన జీపీ భవనం నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చాలా దూరంలో యూటర్న్



జాతీయ రహదారి నిర్మాణంతో జీపీ భవనం కనిపించడం లేదు. జీపీ భవనం వద్ద రోడ్డు ఎత్తుగా నిర్మిస్తున్నారు. గ్రామ పంచాయతీలోకి వెళ్లేందుకు దారి లేదు. చాలా దూరంలో యూటర్న్ తీసుకొని వెళ్లాల్సి వస్తోంది. ఇప్పుడు ఊరంతా ఒక వైపు గ్రామ పంచాయతీ భవనం మరో వైపు ఉంది.

పిట్టల సమ్మయ్య, సీపీఐ మండల కార్యదర్శి

కొత్త భవనం నిర్మిస్తాం



జీపీ భవనం వద్ద జాతీయ రహదారిని ఎత్తుగా నిర్మించారు. దీంతో జీపీ భవనం కనిపించడం లేదు. రోడ్డు జీపీ భవనం దగ్గరి వరకు నిర్మిస్తుండటంతో దారి లేకుండా అయింది. ప్రభుత్వం అందించిన పరిహారం, గ్రామస్తుల సహకారంతో కొత్త గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తాం.

కృష్ణప్రసాద్, ఎంపీడీవో



రామడుగు: వెదిరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



హుజూరాబాద్‌లో కొండాల్‌రెడ్డి



సుందరగిరిలో కంది తిరుపతిరెడ్డి

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

గంగాధర: మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ము కోవాలని, రైతులకు కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జాగిరపు రజిత శ్రీనివాస్‌రెడ్డి, కురిక్యాల సహకార సంఘం అధ్యక్షుడు వెలిచాల తిరుమల్‌రావు, నాయకులు వేముల భాస్కర్, తోట కరుణాకర్, పురమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, రోమాల రమేష్, మహేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌: హుజూరాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్, సంఘం పాలకవర్గ సభ్యులు గూడూరి ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు అనసూర్య, దండ.భాస్కర్‌రెడ్డి, యాళ్ల సుజాత, గౌస్కుల శ్రీనివాస్, ప్రతాప ఆంజనేయులు, నరెడ్ల మధుసూదన్‌రెడ్డి, సంగాల రవీందర్, సిరికొండ లింగరావు, లోకిని సాయిలు,మూగల లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

రామడుగు: రైతులకు సకాలంలో సాగునీరు అందించడంతో పంటను పండించుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండోలు, ఐకేపీ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, రామడుగు, కొక్కెరకుంట సింగిల్ విండో చైర్మన్లు వెంకటేశ్వర్‌రావు, మురళీకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరీష్, ఏపీఎం ప్రభాకర్, సీఈవో మల్లేశం, మాజీ ఎంపీపీ నర్సింగరావు, వైస్ చైర్మన్ సత్యంరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: దళారులకు తక్కువ ధరకే ధాన్యం విక్రయించొద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, చిగురుమామిడి సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నిర్వాహకులు ధాన్యం తూకంలో రైతులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. ఏఓ రాజులునాయుడు, మార్కెట్ కమిటీ, సింగిల్‌విండో డైరెక్టర్లు ఓరుగంటి భారతిదేవి, తాళ్లపల్లి తిరుపతి, ఏఈఓ అంజలి, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేశ్, సీఈఓ కాటం నర్సయ్య నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును తరలించండి



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజేశ్వరీ

రామడుగు: దేశరాజ్‌పల్లి గ్రామ పరిధిలోని డంపింగ్‌యార్డును ఎంపీడీవో రాజేశ్వరి, కొత్తపల్లి మున్సిపాలిటీ అధికారులు బుధవారం పరిశీలించారు. డంపింగ్‌యార్డుతో ఇబ్బందులు పడుతున్నామని దేశరాజ్‌పల్లి, కొక్కెరకుంట గ్రామస్తులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను కలక్టర్‌తో మాట్లాడారు. డంపింగ్‌యార్డు పరిశీలనకు వచ్చిన అధికారులకు ప్రజలు ఇబ్బందులను తెలియజేశారు. డంపింగ్‌యార్డును తరలించాలని అధికారులను వేడుకున్నారు.

క్షేత్రస్థాయిలో సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి



పార్టీ జెండా ఎగరవేస్తున్న వెంకటస్వామి

రామడుగు: క్షేత్ర స్థాయిలో సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని దేశరాజ్‌పల్లి, రాంచెంద్రాపూర్, గుండి, గోపాల్‌రావుపేట గ్రామాలలో బుధవారం గ్రామసభలు నిర్వహించి పార్టీ జెండా ఎగరవేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించి ఇచ్చిన కార్పొరేట్ బహుళజాతి సంస్థలు, సంపన్న వర్గాలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ దేశ సంపదను కొల్లగొడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయకుంటే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కోయ్యడ సృజన్‌కుమార్, మండల కార్యదర్శి గోడిశెల తిరుపతిగౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉమ్మెంతల రవీందర్‌రెడ్డి, మచ్చ రమేష్, గంటె రాజేశం, ఎగుర్ల మల్లేశం, కనకయ్య, నర్సయ్య, మల్లేశం, ఐలయ్య పలువురు పాల్గొన్నారు.

సీపీని కలిసిన నరేందర్‌రెడ్డి



కరీంనగర్ సీపీ గౌస్ ఆలంకు పూల మొక్క అందజేస్తున్న నరేందర్‌రెడ్డి

కరీంనగర్‌క్రైం: కరీంనగర్‌లో శాంతిభద్రతల విషయంలో అహర్నిశలు కృషి చేస్తూ సమాజానికి దిక్సూచిగా నిలుస్తున్న కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను బుధవారం అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూలమొక్క అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

కోతుల దాడిలో గాయాలు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థి కోతుల దాడిలో గాయపడినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన రిషికుమార్ తరగతి గదిలోకి వెళ్తుండగా కోతులు దాడి చేశాయి. తల్లిదండ్రులు కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేయించారు.

నిధులు మంజూరు చేయాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న వెంకట్‌రెడ్డి, తదితరులు

చిగురుమామిడి: మండలంలోని రేకొండలో లక్ష్మీనర్సింహస్వామి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు బుధవారం రాష్ట్ర దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖకు వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని ఆలయ కమిటీ అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ, అరిగెల రమేశ్, కాసాని సతీష్, అన్న సదానందం, తంగెళ్ల అంజయ్య, కొలిపాక వేణు, గాదెపాక రవీందర్, బిల్ల తిరుపతిరెడ్డి తెలిపారు.

మున్సిపల్ కమిషనర్ పనితీరుకు కలెక్టర్ కితాబు



కమిషనర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

హుజూరాబాద్‌: హుజూరాబాద్‌ను చెత్త రహితగా మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కమిషనర్ సమ్మయ్య ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఇళ్లలోని ప్లాస్టిక్ బాటిల్స్‌తోపాటు వస్తువులు, అట్టలు, ఇతత్రత సామగ్రిని బయటపడేస్తుండటంతో మున్సిపల్ కార్మికులకు చెత్తను సేకరించడం ఇబ్బందిగా మారుతోంది. మున్సిపల్ కార్యాలయంలో ఏడు రూపాయలకు కిలో చొప్పున మిశ్రమ ఎండు చెత్త కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి వరకు 55 కిలోలు సేకరించామన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన కలెక్టర్‌కు చెత్త సేకరణ విషయాన్ని వెల్లడించడంతో మున్సిపల్ కమిషనర్ పనితీరుకు ఆమె కితాబ్ ఇచ్చారు.



జమ్మికుంట: పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జికి పక్కల మర్రిమొక్కలు మొలిచి ఊడలు కిందికి వేలాడుతున్నాయి. ఒక్కచోట కాకుండా బ్రిడ్జి వెంబడి పలు చోట్ల మర్రిమొక్కలు మొలిచాయి. ఊడలతో వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అంతేకాకుండా బ్రిడ్జికి పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి మొక్కలను తొలిగించాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఎండీ అయాజ్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, సెల్ నంబర్ : 89787 78080

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



చొప్పదండి: అవగాహన కలిగిస్తున్న ఫైర్ సిబ్బంది

చొప్పదండి: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పెట్రోల్ బంకుల్లో ఫైర్ సిబ్బంది, అధికారులు బుధవారం అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్ని మాపక వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎల్ఎఫ్ కిషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెట్రోల్ బంక్‌లు, గ్యాస్ గోదాంల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఫైర్ సిబ్బంది సందీప్, మనోహర్, సాగర్ పాల్గొన్నారు.

మానకొండూర్: మండల కేంద్రంలోని మార్కెట్ ప్రాంతంలో ఫైర్ సిబ్బంది గ్యాస్, ఎలక్ట్రికల్ సేఫ్టీ గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధికారులు భూమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులకు 'ఆర్మీ'లో ఉద్యోగాలు



విద్యార్థులను అభినందిస్తున్న కొత్త సతీశ్‌రెడ్డి

కొత్తపల్లి: రేకుర్తిలోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీలో ఉద్యోగాలు సాధించినట్లు ఆ అకాడమీ, జూనియర్ కళాశాల చైర్మన్ కొత్త సతీశ్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఢిల్లీ డిఫెన్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించిన మాట్లాడారు. మార్చి 27న వెలువడిన ఇండియన్ ఆర్మీ ఫలితాల్లో జీడీ క్లర్క్, టెక్నికల్ విభాగంలో 113 మంది, ఇండియన్ నేవీ ఎస్ఎస్ఆర్ విభాగంలో 16 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అగ్నివీర్ పథకం ద్వారా ఆర్మీకి ఎంపికైన విద్యార్థులు ఈనెల 5వ తేదీ నుంచి ఏఆర్‌వో సికింద్రాబాద్‌లో, నేవీకి ఎంపికైన విద్యార్థులు ఈనెల 14న చిలుక ట్రైనింగ్ కేంద్రంలో రిపోర్టు చేయాలని సూచించారు. విద్యార్థులు ఫిజికల్‌గా ఫిట్‌నెస్ సాధించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు సతీశ్‌రావు తెలిపారు. అకాడమీ నుంచి ఇప్పటి వరకు అత్యధికంగా ఉద్యోగాలు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమంగా నిలుస్తున్నామని అన్నారు. అదేవిధంగా బాలికలకు కూడా డిఫెన్స్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్‌లలో ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి తీవ్రగాయాలు

జమ్మికుంట: ట్రాక్టర్‌తో బైక్‌ను ఢీకొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. జమ్మికుంట టౌన్ సీఐ రవి తెలిపిన వివరాలు.. పట్టణంలోని పద్మశాలివాడకు చెందిన పెరుమడ్ల సుధాకర్‌గౌడ్ పెళ్లికి హాజరై బైక్‌పై వెళ్తుండగా బజాజ్ షోరూం సమీపంలో ఎదురుగా వచ్చిన ట్రాక్టర్ వేగంగా ఢీకొట్టింది. సుధాకర్‌గౌడ్ తలకు తీవ్రగాయాలుకావడంతో హనుమకొండ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి అక్కఫిర్యాదుతో కేసు నమోదు చేశామని సీఐ వివరించారు.

సన్మానం



సాత్విక్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ నవీన్‌కుమార్

చొప్పదండి: మండంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన వెనువంక సాత్విక్ అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపిక కాగా తహసీల్దార్ నవీన్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మునిగాల సుధాకర్ గౌడ్ బుధవారం అభినందించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువకుడిని సన్మానించారు. సాత్విక్‌ను యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తండ్రి తాపీ మేస్త్రీ, తల్లి వ్యవసాయ కూలీ అని ప్రశంసించారు. హరిచరణ్, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీకి..

హుజూరాబాద్‌: హుజూరాబాద్ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎర్రోళ్ల రమేశ్‌ను బుధవారం ప్రజాసంఘాల నాయకులు, లీగల్ సెల్ అడ్వైజర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు ఐలయ్య, మేకల మొగిలయ్య, తడికమల్ల శేఖర్, మాడిశెట్టి వీరన్న, తాళ్లపల్లి అమరేందర్, రాం రాజేశ్వర్, రొంటాల సుమన్, ఇమ్మడి దయాకర్, తొగరు స్వామి, తిప్పారపు భువనచంద్ర తదితరులున్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు..

వీణవంక: జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్నను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎండీ సాహెబ్‌హుస్సేన్ జమ్మికుంటలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రైతుల సౌకర్యార్థం వీణవంకలో సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయాలని, నిధుల మంజూరుకు కృషి చేయాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

సీమంతం, అన్నప్రాసన



శంకరపట్నం: మండలంలోని మెట్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, వైద్యాధికారి శ్రావణ్‌కుమార్ పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు.